విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా



అందరి సహకారంతో కార్పొరేషన్ అభివృద్ధికి కృషి: కమిషనర్

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్: అందరి సహకారంతో నెల్లూరు నగర అభివృద్ధికి కృషి చేస్తానని నెల్లూరు నగరపాలక సంస్థ వికాస్ మర్మత్ పేర్కొన్నారు. నగర పాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ గా గురువారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నెల్లూరు నగర పాలక సంస్థ అన్ని విభాగాల సిబ్బందితో పాటు, ప్రజా ప్రతినిధులు, నగర ప్రజల సహకారంతో కార్పొరేషన్ అభ్యున్నతికి కృషి చేస్తానని అనంతరం నగర పాలక సంస్థ మేయర్ పొట్లూరి స్రవంతిని ఆమె ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలుసుకుని నగరాభివృద్ధికి సంబంధించిన వివిధ అంశాలపై కమిషనర్ చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరపాలక సంస్థ అన్ని విభాగాలతో సమీక్షలు నిర్వహించి నగరాభివృద్ధికి అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేస్తామని తెలిపారు. వేగవంతమైన పాలన అందిం చేందుకు, త్వరితగతిన ప్రజా సమస్యలను పరిష్కరిం చేందుకు గతంలో వివిధ ప్రభుత్వ విభాగాల్లో ఉన్నతా ధికారిగా పనిచేసిన తన అనుభవం ఎంతగానో ఉపయోగ పడుతుందని పేర్కొన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కమిషనర్ ను నగర పాలక సంస్థ అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది కలుసుకుని పుష్పగుచ్ఛాలతో శుభాకాంక్షలు తెలిపారు.

ప్రతి కుటుంబానికి మేలు చేకూరేందుకే సంక్షేమ పథకాలు అమలు: మంత్రి కాకాణి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ప్రతి కుటుంబానికి మేలు చేకూరేలా పారదర్శకంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కిందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం సాయంత్రం సర్వేపల్లి నియోజకవర్గం పొదల కూరు మండలం సురాయపాలెంలో గడపగడపకు మన ప్రభుత్వం లో భాగంగా పర్యటించిన మంత్రికి గ్రామ ప్రజలు, స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి మూడేళ్ల పాలన పూర్తి చేసుకున్న తర్వాత, ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను క్షేత్ర స్థాయిలో తెలుసుకోవడం, ఏవైనా సమస్యలు ఉంటే పరిష్కరిం చడమే లక్ష్యంగా గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి సీఎం శ్రీకారం చుట్టారని, సుమారు ఏడాది పాటు కొనసాగుతున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని, ప్రతి కుటుంబం కూడా ప్రభుత్వ పరిపాలన పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తుందని చెప్పారు. రైతులకు కూడా మంచి గిట్టుబాటు ధర లభించి, పంట ఉత్పత్తి శాతం కూడా పెరగడంతో అన్నదాతలు ఆనందంగా ఉన్నా రన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు అవసర మైన అన్ని సేవలను సకాలంలో అందిస్తున్నామన్నారు. ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరిక అయిన సంగం బ్యారేజీని పూర్తి చేసి రైతాంగానికి పుష్కలంగా సాగునీరు అందించా మన్నారు. రైతన్నలు రెండో పంటకు కూడా సిద్ధమవడం చాలా సంతోషంగా ఉందన్నారు. గ్రామాల అభివృద్ధి, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా భవిష్యత్తులో మరింత ఎక్కువగా పనిచేస్తామని మంత్రి ఈ సందర్భంగా పునరుద్ఘాటిం చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, సచివాలయ సిబ్బంది, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

గడప గడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర -కలువాయి : కలువాయి మండలం బ్రాహ్మణపల్లి గ్రామం నందు గడప గడప మన ప్రభుత్వంకార్యక్రమం నిర్వహిం చారు. ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమ్యూని టీ డెవలప్మెంట్ చైర్మన్, తిరుపతి జిల్లా వైసిపి అధ్యక్షులు వెంకటగిరి నియోజకవర్గ సమన్వ యకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. బ్రాహ్మణపల్లి లోని ప్రతి గడపగడప తిరిగి ప్రభుత్వం నుంచి అందిస్తున్న పథకాల ప్రతి గడపకు అందుతున్నాయా? లేదా అని ప్రజల వద్ద నుంచి అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ బి. అనిల్ కుమార్ రెడ్డి ఎంపీపీ ఆర్ లక్ష్మీదేవి మండల పార్టీ అధ్యక్షులు యమ్ వి కృష్ణారెడ్డి ఎమ్మార్వో పసుపులేటి సుబ్రహ్మణ్యం ఎంపీడీవో ఏ అప్పాజీ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

నేడే నెల్లూరు జిల్లా ఎస్‌టియు 76 కౌన్సిల్ సమావేశం

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు: నెల్లూరు జిల్లా ఎస్‌టియు 76వ జిల్లా కౌన్సిల్ సమావేశం శుక్రవారం ఉదయం 10 గంటలకు నెల్లూరు సంతపేటలోని సీపీఐ కార్యాలయంలో నిర్వహించనున్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు సాయి శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిమ్మన్న, అసోసియేట్ అధ్యక్షులు గంట మోహన్ ప్రకాశం జిల్లా అధ్యక్షులు దాసరి శ్రీనివాసులు, ఉపాధ్యాయ వాణి సంపాదకులు నాగేశ్వరరావు విచ్చేసి ఉపాధ్యాయ సమస్యలపై ఉపన్యసిస్తారు. ఈ 76వ కౌన్సిల్ సమా వేశానికి నెల్లూరు జిల్లాలోని అన్ని మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఎస్టీయూ కార్యకర్తలు, అభిమానులు అందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరుతూ నెల్లూరు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి.రాజ్ మనోహర్, అప్పన ఏడుకొండలు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

తహశీల్దారును కలిసిన మాజీ సర్పంచ్ సురేంద్ర

విశాలాంధ్ర- మనుబోలు: మనుబో లు నూతన తహశీల్దార్‌గా బోగోలు నుండి వచ్చిన లక్ష్మీనారాయణను మనుబోలు మండలం వీరంపల్లి మాజీ సర్పంచ్ జెట్టి సురేందర్ రెడ్డి గురువారం స్థానిక మనుబోలు తహశీల్దార్ కార్యాలయంలో కలిసి ఆయనకు శాలువా కప్పి సన్మానించారు. అనంతరం వీరంపల్లి గ్రామ పరిస్థితులను ఆయన వారిని అడిగి తెలుసుకున్నారు.

జేసీని కలిసిన నూతన కమిషనర్

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్: నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ గురువారం జెసి కూర్మానాథ్‌ని మర్యాద పూర్వకంగా కలిశారు. నగరపాలక సంస్థ కమిషనర్ గా వికాస్ బాధ్య తలు స్వీకరించిన అనంతరం కలిసి పలు అంశాలపై చర్చించారు.

కొరీడ్ ఆధ్వర్యంలో శిక్షణ

విశాలాంధ్ర - కావలి : కొరీడ్ సంస్థ సహకారంతో పేద గ్రామాలలో టీచర్స్ గా, వాలంటీర్స్ గా పనిచేస్తున్న వారికి కావలి పట్టణంలోని బాపూజీ నగర్ లోని కొరీడ్ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ రావెల జయపాల్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యను ఎలా బోధించాలి, విద్యార్థులకు విద్య పట్ల ఆసక్తి ఎలా కలిగించాలి అనే అంశాలపై నెల్లూరు, ప్రకాశం జిల్లాలోని పేద గ్రామాల్లో పనిచేస్తున్న సంస్థలోని సిబ్బందికి అనుభవజ్ఞులైన వారి చేత ప్రతి నెలా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, అందులో బాగంగానే ఈ రోజు 40 మంది ఉపాధ్యాయులకు ఈ శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సూపర్ వైజర్ దంతం సునీల్ రాజు, కో-ఆర్డినేటర్స్, ఫీల్డ్ కో-ఆర్డినేటర్స్, కొరీడ్ సిబ్బంది పాల్గొన్నారు.

హెచ్‌ఎం ను అభినందించిన ప్రత్యేక అధికారి

విశాలాంధ్ర-అనుమసముద్రంపేట: ఏఎస్పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ నూరు శాతం ఉత్తీర్ణతకు పాటుపడుతున్న హెచ్‌ఎం అబ్దుల్ హమీద్ ను స్పెషల్ అధికారి .వసుదేవరావుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఏఎస్ పేటను సందర్శించిన ప్రత్యేక అధికారి ఉన్నత పాఠశాలలో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తు న్నారని తెలుసుకొని ఆకస్మికంగా సందర్శించారు. రాత్రి బడి నిర్వహిస్తున్న 10వ తరగతి బోధించే ఉపాధ్యాయులకు, సహకరిస్తున్న ఆయమ్మ విజయ కి,పేరెంట్ టీచర్ కమిటీ చైర్మన్ లక్ష్మి ప్రసన్న కి, వైస్ చైర్మన్ హరి కి,తల్లి దండ్రులకు ప్రధానోపాధ్యాయులు సయ్యద్ అబ్దుల్ హమీద్ కి అభినందనలు తెలియజేశారు. ఈ రోజు నైట్ స్టడీ కు హాజరైన సైన్సు ఉపాధ్యాయులు ఏ జాజ్, ఆంగ్ల ఉపాధ్యాయులు దొరబాబు ని అభినందించారు. 100 శాతం షూలు ధరిస్తున్న విషయాన్ని 9వ తరగతి చదువు చున్న హాస్టల్ విద్యార్థుల ద్వారా అడిగి తెలుసుకుని పిడి సురేష్ ని ప్రత్యేకం గా అభినందించారు. వీరితో పాటు సమగ్ర శిక్ష ఏ యం వో సుధీర్ బాబు, సీఎంవో, సియర్పి రఫీ , ఎపిసి ఉషా రాణి హాజరయ్యారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 104 వాహనం ప్రారంభం

విశాలాంధ్ర - నెల్లూరు: జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్ ప్రోగ్రాం భాగంగా చాకిచెర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు 104 వెహికల్ కేటాయించారు. ఈ రోజు ప్రారంభోత్సవ భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు డాక్టర్ సిహెచ్ రాజ్యలక్ష్మి డాక్టర్ సింధు మేడం , గ్రామ సర్పంచ్ వీరమల్లు విజయమ్మ గ్రామ పెద్దలు ఎన్. మధుసూదన్ రెడ్డి , తోట రమేష్ , సూపర్వైజర్ రాజేశ్వరి హెల్త్ అసిస్టెంట్ ఎస్టి షఫీ కే సురేష్ కుమార్ ఏఎన్ఎం సంతోషకుమారి ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

రాపూరులో జగనన్న నువ్వే మా భవిష్యత్

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు పట్టణం లో జగ నన్న నువ్వే మా భవిష్యత్తు కార్యక్ర మం తిరుప తి జిల్లా వైసిపి అధ్యక్షులు, వెంకటగిరి నియోజవర్గ సమన్వయకర్త నేదురు మల్లి రామ్ కుమార్ రెడ్డి, ఉమ్మడి నెల్లూరు జిల్లా శాసన మండలి సభ్యులు రాపూరు స్థానికు లు మేరీగ మురళీధర్ ఆదేశాలతో పాప కన్ను బాబాయి అబ్బాయి లైన, పాపకన్ను మధుసూధన రెడ్డి, పాపకన్ను దయాకర్ రెడ్డి, రాష్ట్ర వైసిపి రైతు సంఘం కార్యదర్శి బత్తిన పట్టా భిరామి రెడ్డి పర్యవేక్షణలో మండల జెసిఎస్ ఇంచార్జ్ డి ఎల్ నారయణరెడ్డి ఆధ్వర్యాన సచివాలయం కన్వీనర్లు మాద మాల పిచ్చిరెడ్డి,దమ్మాయి రమ ణయ్య,దాసరి రమణయ్య, మే రిగ సూర్య నారాయణ, రేపూరి వరబాబు,దమ్మాయి రాంనార యణ,దంపిల్ల పెంచలయ్య, మండల, గ్రామ వైఎస్ఆర్ సిపి నాయకులు జగ నన్న నువ్వే మా భవిష్యత్తు కా ర్యక్రమంలో భాగంగా నువ్వేమా నమ్మకం జగన్ అని ప్రతికుటుంబ సభ్యు లకు ప్రభుత్వం అందించిన సం క్షే మపథకాల గురించి వివరించి ఇంటి యజమాని అంగీ కారంతో డోర్ స్టిక్కర్ ,మొబైల్ స్టిక్కర్ అంటించి8296082960 మొ బైల్ నెంబర్ కు మిస్డ్ కాల్ ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో వైసీపీ యువ నాయకులు, వాలంటీర్లు ,గృహ సారధులు పాల్గొన్నారు.

జలియన్ వాలాబాగ్ సంఘటన దేశభక్తిని రగిలిస్తూనే వుంటుంది..

విశాలాంధ్ర - కావలి: జలియన్ వాలాబాగ్ సంఘటన దేశభక్తిని రగిలి స్తూనే వుంటుందని డాక్టర్ రామ్ సెంటర్ చైర్మన్ మనోహరరెడ్డి అన్నారు. గురువారం డాక్టర్ రామ్ సెంటర్ విశ్వోదయ ఆధ్వర్యంలో పట్టణంలోని అడవిరాజుపాలెం మున్సిపల్ పాఠశాలలో జలియన్ వాలాబాగ్ దుర్ఘటనపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రఘునాథరెడ్డి, డాక్టర్ రామ్ సెంటర్ చైర్మన్ మనోహరరెడ్డి, డైరెక్టర్ తాతిరెడ్డి, సామాజిక కార్యకర్త మాలకొండారెడ్డి మాట్లాడుతూ జలియన్ వాలాబాగ్ దుర్ఘటన భారత స్వాతంత్ర్య పోరాట చరిత్రలో నెత్తురోడిన చీకటి రోజని, జలియన్ వాలాబాగ్ మారణ హోమానికి 104 ఏళ్లు అని, జలియన్ వాలాబాగ్ లాంటి కొన్ని సంఘటనలు జరిగి వందల సంవత్సరాలైనా వాటి నేపథ్యం గుర్తుకు రాగానే దేశభక్తిని రగిలిస్తూనే ఉంటాయని, ఆ తర్వాత భారతీయుల స్వాతంత్ర్య కాంక్ష, పోరాట స్ఫూర్తి పెరుగడంతో 28 ఏళ్ల తర్వాత ఆంగ్లేయులు భారత్‌ను విడిచి వెళ్లాల్సి వచ్చిందని అన్నారు.

గీత కార్మికులకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర - కావలి : రూరల్ మండలం చెన్నాయపాలెం పంచాయతీ పరిధిలోని పాముగుంటపాలెం గ్రామానికి చెందిన ఉప్పాల నాగేశ్వరరావు గౌడ్, దద్దాల రాములు గౌడ్ ఇటీవల కల్లు గీస్తున్న సమయంలో ప్రమాదానికి గురైనారు. విషయం తెలుసుకున్న నెల్లూరు జిల్లా గౌడ కల్లుగీత పారిశ్రామికుల సంఘం నాయకులు గురువారం బాధిత గీత కార్మికుల ఇళ్ళకు వెళ్లి పరామర్శించి, ఇద్దరు గీత కార్మికులకు చెరో పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా బాధిత గీత కార్మికులు మాట్లాడుతూ జిల్లాలోని నలుమూలల ఉన్న ఏ గీత కార్మికునికి ఆపద వచ్చిన వారి ఇళ్ళకు వెళ్లి పరామర్శించి పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందించి నేనున్నానని మనోధైర్యం నింపిన మహానుభావుడు దివంగత కోసూరు గోవిందయ్య గౌడ్ అడుగుజాడల్లో నడుస్తూ, గీత కార్మికుడు చెట్టు మీద నుంచి పడితేనే కాదు, గీత సమయంలో ఏ ప్రమాదం జరిగినా అతనికి ఆర్థిక సహాయం చేయవలెనని ఆలోచించిన తోట ప్రభాకర్ గౌడ్, కోసూరు రాజశేఖర్ గౌడ్ లకు జిల్లాలోని గీత కార్మికుల తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు తోట ప్రభాకర్ గౌడ్, కావలి డివిజన్ అధ్యక్షులు మొర్ల వెంకటేశ్వర్లు గౌడ్, పట్టణ కోశాధికారి పంది పెంచలయ్య గౌడ్, డివిజన్ కోశాధికారి కమలాపురి శ్రీనివాసులు గౌడ్, జిల్లా యువత ఉపాధ్యక్షులు దద్దాల ప్రభాకర్ గౌడ్, తుళ్లూరు సురేష్ గౌడ్, కొమర శ్రీనివాసులు గౌడ్, ఉప్పాల రమణయ్య గౌడ్, తాతా రమణయ్య గౌడ్, దద్దాల రామచంద్రయ్య గౌడ్, కోసూరు చిన్న గోవిందయ్య గౌడ్, అల్లూరు ప్రసాద్ గౌడ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

డిబిఎస్ లో ఘనంగా యూత్ ఫెస్ట్

- వివిధ కళాశాలల విద్యార్థులతో డిబిఎస్ లో సందడి

విశాలాంధ్ర - కావలి : టీమ్ స్పిరిట్, లీడర్ షిప్ క్వాలిటీస్ విద్యార్థుల్లో పెంపొందించే కార్యక్రమం యూత్ ఫెస్ట్ అని స్థానిక డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాల సెక్రెటరి డాక్టర్ దామిశెట్టి బాల సురేష్ బాబు పేర్కొన్నారు. గురువారం డి.బి.ఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో యూత్ ఫెస్ట్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాగంగా పేపర్ ప్రజెంటషన్, క్విజ్ ప్రోగ్రాంతో పాటు విద్యార్థులు కళాశాల ఆవరణలో అనేక స్టాల్స్, ఫుడ్ స్టాల్స్, గేమ్స్ స్టాల్స్, జూక్ బాక్స్ లాంటి వాటిని ఏర్పాటు చేసి ఐక్యత భావాన్ని చాటారు. ఈ సందర్భంగా కళాశాల కరెస్పాండెంట్ దామిశెట్టి సుధీర్ నాయుడు మాట్లాడుతూ పేపర్ ప్రజెంటేషన్ కార్యక్రమం విద్యార్థులలో సృజనాత్మక శక్తిని వెలికి తీస్తుందని, నూతన ఆవిష్కరణకు నాంది పలుకుతుందని అన్నారు. క్విజ్ ప్రోగ్రాం విద్యార్థులు విజ్ఞాన పరిదిని పెంచుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి వివిధ కళాశాల నుండి 300 మంది విద్యార్థులు విచ్చేసి, తమ ప్రతిభ పాటవాలని చాటారన్నారు. పేపర్ ప్రజెంటషన్ లో ప్రదమ బహుమతిని ఇఇఇ విభాగం నుండి ఎ. చైతన్య(విట్స్), ఇసిఇ విభాగం నుండి ఆర్. కుబేర (డిబిఎస్), మెకానికల్ విభాగం నుండి సి.సాయి చరణ్ (ఎన్ బికేఆర్), సిఎస్ఇ విభాగం నుండి సి.మణి కుమార్, ద్వితీయ బహుమతి ని యం.జావిద్, ఎ.సాయి వంశీ (డిబిఎస్), ఇసిఇ విభాగం నుండి జి. నవదీప్(వెక్), మెకానికల్ విభాగం నుండి ఎస్కే బాష, సి.హెచ్. భువనేశ్వర్ (డిబిఎస్), సిఎస్ఇ విభాగం నుండి జి.యల్.ఎస్. లహరి (ఆర్ఎస్ఆర్), క్విజ్ ప్రోగ్రాంలో ప్రదమ బహుమతి ని పి.సుశాల్ సాయి, పి.వి.లక్ష్మి ప్రగతి, ఎస్.కె.సల్మ సుల్తానా అందుకున్నారు. విద్యార్థులు నృత్యాలు ఇతర కళాశాల ల నుంచి వచ్చిన విద్యార్థులను విశేషంగా ఆకట్టుకున్నా యి. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.వి. రావు మాట్లాడు తూ విద్యార్థుల మధ్య ఐక్యతకు, బిజినెస్ స్కిల్స్ అభివృద్ధికి ఇటు వంటి కార్య క్రమాలు తోడ్పడతాయని తెలిపారు. ఈ కార్యక్రమం కళాశాల సెక్రెటరి డాక్టర్ దామిశెట్టి బాల సురేష్ బాబు, కళాశాల కరెస్పాండెంట్ దామిశెట్టి. సుధీర్ నాయుడు చేతుల మీదుగా బహుమతులు, ధృవపత్రాలను విద్యార్థులు అందుకున్నారు. విద్యార్థులు ఏర్పాటు చేసిన స్టాల్స్, జూక్ బాక్స్ ప్రోగ్రామ్స్ , లో కళాశాల ఏవో జి. రమేష్ బాబు, అధ్యాపకులు సుజల, ఎస్. నాగ కిషోర్, యస్.వి.కిషోర్, కె. వేణు గోపాల్, జె.వెంకటేష్, అన్ని విభాగాల అధిపతులు, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దారును కలుసుకున్న వైసీపీ నాయకులు

- శాలువాలతో సత్కారం

విశాలాంధ్ర -మనుబోలు: స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో గురువారం ఉదయం కొత్త తహశీల్దార్ ఏ లక్ష్మీనారాయణ వెంకన్నపాలెం బద్దవోలు వైసీపీ అధికార పార్టీ నాయకులు కలుసుకున్నారు. బదెవోలు సర్పంచ్ శశి కుమార్ రెడ్డి, ఎంపీటీసీ బుర్రి మమత, వైసీపీ నాయకుల బాలకృష్ణారెడ్డి, వెంకన్నపాలెం వైసీపీ సీనియర్ నాయకులు అడపాల శివకుమార్ రెడ్డి, పార్టీ నేతలు కలిసి తహశీల్దార్‌కు బోకే అందజేసి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా తహశీల్దారు లక్ష్మీనారాయణ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఐసిడిఎస్ ప్రాజెక్టు కేంద్రంలో మిషన్ వాత్సల్య: సిడిపిఓ

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కేంద్రంలో గురువారం మిషన్ వాత్సల్య గురించి మహిళా సంరక్షణ కార్యదర్శులు (ఎంఎస్కె) అంగన్‌వాడీ టీచర్లకు రాపూరు ప్రాజెక్ట్ సిడిపిఓ సునంద ఆధ్వర్యంలో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ సునంద తెలియజేస్తూ నెల్లూరు ఐసిడిఎస్ బాలల సంరక్ష ణ అధికారి సి.హెచ్.సమత మిషన్ వాత్సల్య గురించి తెలుపుతూ జిల్లాలో అనాథలు అభాగ్యులు, తల్లిదండ్రులు కోల్పోయి నవారు, తల్లి దండ్రులు దూరమైన వారు, పాక్షిక అనాథలు తల్లి లేక తండ్రిని కోల్పోయిన వారు) విడాకులు పొందిన తల్లి దండ్రులు వున్న వారు, కుటుంబం వదిలి వేసిన, తల్లిదండ్రులు ప్రాణాం తక వ్యాధి బారిన పడిన, పేదరి కంతో ఇంటి పెద్దను కోల్పోయిన, బాలల న్యాయ ఆదరణ, సంరక్షణ చట్టం - 2015 ప్రకారం ఇల్లు లేని పిల్లలకు, ప్రకృతి వైపరీత్యానికి గురి అయిన బాలలు, బాల కార్మికులు, అక్రమ రవాణాకు, దాడులకు గురైన బాలలు, బా లయాచకులు, బాల్య వివాహ బాధితులు, హెచ్ఐవి బాధితులు, వికలాంగులు ఇతరులకు స్పాన్సర్‌షిప్ పథకం ద్వారా వారి అభివృద్ధికి ఉపయోగపడే విధంగా కుటుంబ వాతావరణం లో పెరగటానికి నిర్దిష్ట పరిధిలో ఒక్కొక్కరికి నెలకు 4 వేలులు చొప్పు న మిషన్ వాత్సల్య పథకం ద్వారా మహిళాభివృ ద్ధి, శిశు సంక్షేమ శాఖ భారత ప్రభుత్వం నుండి నిధులు విడుదల చేస్తారని సి. హెచ్.సమత తెలిపారని ఐసిడిఎస్ అధికారి సునంద తెలిపారు.

నిరుపేదలకు ఆహారం పంపిణీ

విశాలాంధ్ర - కావలి : పట్టణంలోని కావేరిగుంట లో నివసిస్తున్న కడు నిరుపేద కుటుంబాలకు సంస్థ ట్రెజరర్ కోటా రాజశేఖర్ రెడ్డి సహకారంతో "మీకోసం" స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు దిలీప్ కుమార్ రాయపాటి ఆధ్వర్యంలో గురువారం ఆహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దిలీప్ కుమార్ రాయపాటి మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని, ఆహారం కోసం అల్లాడుతున్న ఇటువంటి కాలనీలో వున్న పేదలకు ఆహారం పంపిణీ చేయడం చాలా సంతోషకరమని అన్నారు. ఈ కాలనీలో వున్న కొంత మందికి ఆధార్ కార్డులు లేవని తద్వారా వారికి ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ ఫలాలు ఏవి అందడం లేదన్నారు. అంతేకాకుండా వారి పిల్లలను బడికి పంపించలేని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. స్థానిక నాయకులు, అధికారులు కలుగజేసుకొని ఇటువంటి వారికి ఆధార్ స్పెషల్ డ్రైవ్ ద్వారా ఆధార్ కార్డ్ లు ఇప్పించవలసినదిగా మీకోసం సంస్థ ద్వారా కోరుతున్నామన్నారు. ప్రతి మనిషికి ప్రభుత్వం విద్య, వైద్యం అనేవి అందించాల్సిన బాధ్యత వుందని అన్నారు. వివిధ స్వచ్ఛంద సంస్థలు,సేవా దృక్పదం వున్న వారు ఇటువంటి వారిని అన్నివిదాల ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ ట్రెజరర్ కోటా రాజశేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ ఎ.శ్రీనివాసులు, ఆర్డియస్ నికిత్ తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరులో దేవుడి స్థలాల్లో రాజకీయాలు ఎక్కువయ్యాయి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: దేవుడి స్థలాలతో రాజకీయా లకు స్వస్తి పలికితే, భావితరాలు మనల్ని గౌరవిస్తాయి. షేక్. అబ్దుల్ అజీజ్, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులునెల్లూరు రూరల్ ట్రైలర్స్ కాలనీ లో గల మస్జిద్ ఏ హబీబియాలో నెల్లూరు పార్లమెంట్ మైనారిటీ ఉపాధ్యక్షులు అల్లాబక్షు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్చార్జి అబ్దుల్ అజీజ్ పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈసందర్భంగాఅబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ పవిత్ర ఆరాధన, ధార్మిక చింతన, దైవభక్తి, క్రమశిక్షణ, దాతృత్వాలకు ఆల వాలంగా నిలవడమే ముస్లింల పవిత్ర రంజాన్ నెల ఉద్దేశమని, మనిషి సత్ప్రవర్తన దిశలో సాగడానికి మహమ్మద్ ప్రవక్త బోధించిన మార్గాన్ని పండుగ మాసం సుగమం చేస్తుందని పేర్కొన్నారు. నెల్లూరు లో చాలా ఘోరాలు జరుగుతున్నాయని, ధార్మిక ఆధ్యాత్మిక స్థలాలలో రాజకీయాలు ఎక్కువయ్యాయని, ఇది మంచి సంస్కృతి కాదని అన్నారు. కనీసం దేవుడి స్థలాల వరకైనా రాజకీయాలకు దూరంగా ఉంచాలని అన్నారు.. వీటిని ఇప్పుడు పరిరక్షించకపోతే, రాబోయే తరాలకు చెప్పడానికి మన దగ్గర ఏముండదని అన్నారు. ఏ సంస్కృతిని మనం ముందుకు తీసుకెళ్తామో అదే సంస్కృతిని భావితరాలు అలవరుచుకుంటాయని తెలిపారు. ఏ మతం కూడా తప్పు చేయమని చెప్పదని, ఏ మతమైనా తప్పును ఖండిస్తుందని, అన్ని మతాలకు ప్రాథమిక అంశాలు, ధార్మిక పద్ధతులు ఉంటాయని, వాటిని పరిరక్షించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ మధ్యకాలంలో రాజకీయ నాయకులు కులాలతో మతాలతో ధార్మిక స్థలాలతో రాజకీయాలు చేయటం ఎక్కువ అయిపోయిందని ఇది మంచి పద్ధతి కాదని దీనికి వెంటనే స్వస్తి పలికితే భావితరాలు మనల్ని గౌరవిస్తాయని తెలిపారుదేవుడి స్థలాలలో రాజకీయ నాయకులు ఎక్కువ ప్రమేయం చూపితే దానితో చెడు వస్తుందే తప్ప మంచి రాదని తెలిపారుకార్యక్రమంలో సర్తాజ్, నన్నేసా, అఫ్జల్, రాజా నాయుడు, కంటే సాయి జలదంకి సుధాకర్, అస్లామ్ పాల్గొన్నారు.

విద్యా రంగంలోని సమస్యలు పరిష్కరించండి..

విద్యాశాఖ మంత్రి బొత్సను కలిసిన ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: విజయవాడలో విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ని ఎమ్మె ల్సీ లు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి , ఎమ్మెల్సీ కల్పలత రెడ్డి యం వి రామచంద్రా రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా మంత్రి కి ప్రైవేట్ పాఠశాలల గుర్తింపు పెంపు, స్పాట్ వాల్యుయేషన్ పేపర్ రెమ్యునరేషన్ పెంపుపై వారు చర్చించారు. ప్రైవేట్ పాఠశాలలకు 8 సంవత్సరాల గుర్తింపునకు మంత్రి బొత్స సత్యనారాయణ అంగీకరించి ఉత్తర్వులు విడుద లకు ఆదేశాలిచ్చారు. 10వతరగతి స్పాట్ వాల్యుయేషన్‌లో పేపర్ రెమ్యున రేషన్ పెంచేందు కు కూడా మంత్రి అంగీకారం తెలిపారు.

మా నమ్మకం నువ్వే జగనన్న

మా భవిష్యత్తు నువ్వే జగన్

విశాలాంధ్ర - నెల్లూరు కార్పొరేషన్: నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని నెల్లూరు కార్పొరేషన్ లో 41వ డివిజన్ లోని మనమసిద్ధి నగర్ లో లిగౌరవ నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇంచార్జ్ మీ ఆదాల ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు నెల్లూరు విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి యువజన విభాగం అధ్యక్షులు మాలెం సుధీర్ కుమార్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా 41 వ డివిజన్ కార్పొరేటర్ కొవ్వ కోలు విజయలక్ష్మి స్థానిక వైపిపి నాయకులతో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి 20 నిమిషాల పాటు ఇంట్లోనే కూర్చొని వైయస్ జగనన్న ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్నా అనేక సంక్షేమ ప్రజాభివృద్ధి కార్యక్రమాల అమలుపై, సంక్షేమ అభివృద్ధి ఫలాలు ప్రజలకు అందడంలో ఏవైనా ఇబ్బందులు, సమస్యలు ఉన్నాయా? అని స్వయంగా ప్రజలను అడిగి తెలుసు కున్నారు. నాలుగు సంవత్సరాల ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలనపై ప్రజల స్పందన అడిగి తెలుసుకున్నారు. నాలుగేళ్లలో 40 ఏళ్ల అభివృద్ధి కార్యక్రమాలు ముఖ్యమంత్రి వైఎస్ జగనన్న తమకు అందించి మంచి సూపరిపాలన అందిస్తున్నారని ఈ సందర్భంగా ప్రజలు బాహటంగానే తెలిపారు. అంతే కాకుండా స్వయంగా ప్రజలే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి మద్దతు ప్రకటించిన 82960 82960నెంబర్ కు మిస్డ్ కాల్స్ ఇచ్చారు. అనంతరం ప్రజలే స్వచ్ఛందంగా తమ గృహాలకు సియం వైయస్ జగనన్న స్టిక్కర్ అంటించాలని కోరారు.అనంతరం స్టిక్కర్స్ను గోడలకు అంటించారు. అంతే కాకుండా స్థానికంగా రేషన్ ఇస్తున్న ప్రక్రియను పరిశీలించి నాణ్యమైన బియ్యం ఇస్తున్నారా లేదా? అని పరిశీలించారు.

98 డియస్సి అర్హులందరికీ ఉద్యోగాలు కల్పించాలి

విద్యాశాఖ కమిషనర్‌ను కోరిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: విజయవాడలో పాఠశాల విద్యా కమిషనర్ సురేష్ , సమగ్ర శిక్ష రాష్ట్ర డైరెక్టర్ , శ్రీనివాసన్ ను ఎమ్మెల్సీ లు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ,కల్పలత రెడ్డి , రామచంద్రారెడ్డిని కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా 98 డిఎస్సి లో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పోస్టింగ్ కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీలు కమిషనర్ కోరారు. సమగ్ర శిక్ష పరిధిలోని ఉపాధ్యాయులు, కెజీబివి పాఠశాలల్లో పనిచేస్తున్న టీచర్ల జీత భత్యాల పెంపునకు సంబంధించిన అంశాలను చర్చించారు. ఉపాధ్యాయ బదిలీల అంశం కోర్టులో ఉన్నందున త్వరగా పరిష్కారం అయ్యేలా చూడాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.

పేదలకు ఆహారం పంపిణీ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఆంధ్ర హెల్పింగ్ హ్యాండ్స్ బుషారి గ్రూప్ రెడ్ బుల్ కువైట్ వారు పుట్టిన గడ్డ మీద ప్రేమతో వారి వంతు పేదలకు సహాయం చేయాలని కువైట్ లో ఉద్యోగాలు చేస్తున్న తెలుగు వారంతా ఒకటి గా కలసి వివిధ సేవా కార్యక్ర మాలు చేపడు తున్నారు. నెల్లూరు జిల్లాలో స్థానిక దీన దయాళ్ నగర్ నందు నివసిస్తున్న పేదలకు రుచికర మైన పౌష్టిక ఆహారాన్ని అందించారు. ఈ కార్యక్రమాన్ని నెల్లూరు జిల్లాలో ప్రతి రోజు అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్న హ్యాండ్స్ ఆన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఫౌండర్ డి. రమేష్ వాలంటీర్స్ సుబ్బారెడ్డి, ప్రశాంత్ రాహుల్, బాషా, కళ్యాణ్, శ్రీ హరి పాల్గొన్నారు.

పరీక్షా కేంద్రంను పరిశీలించిన ఆర్జేడి

విశాలాంధ్ర-మనుబోలు: మండల కేంద్రమైన మనుబోలు హైస్కూల్లో పదవ తరగతి పరీక్షలు నిర్వహిస్తున్న బాలురు బాలికల పరీక్ష కేంద్రాలను ఆర్జెడి సుబ్బారావు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సైన్సు పరీక్ష పదవ తరగతి విద్యార్థులకు జరుగుతున్న నేపథ్యంలో పరీక్ష కేంద్రాన్ని పరిశీలించామని అన్ని ఏర్పాట్లు చాలా బాగా ఉన్నాయని, విద్యార్థులు కూడా చక్కగా పరీక్షలు రాస్తున్నారని అన్నారు. ఈ సంవత్సరం విద్యార్థులకు అందిస్తున్న విద్యా దీవెన జేవికే కిట్టు 8 రకాల వస్తువులు ఉంటాయని అన్నారు. ఈ కిట్టు నాణ్యత లోపించ కుండా ప్రత్యేక టీమ్ ను ఏర్పాటు చేశామని, ఈ టీంలో నాడు నేడు ఏఈ వెలుగు ఏపిఎం ఉంటా రన్నారు. ఎట్టి పరిస్థితుల్లో విద్యా దీవెన ఆర్‌వికే కిట్ నాణ్యత లేకుంటే తిరిగి పంపిస్తామని టెండరు కు ఆదేశాలిచ్చామన్నారు. సంవత్సరం పొడుగునా ఉండే విధంగా నాణ్యత గల కిట్‌ను అందజేసేం దుకు కృషి చేస్తున్నామన్నారు. కిట్లను భద్రపరచడానికి పెద్ద గదులు అవసరమైన నేపథ్యంలో హైస్కూ ల్ లోనే గదులను పరిశీలించామన్నారు. అంతే కాకుండా వాచ్‌మెన్ కూడా నియమించే విధంగా చర్యలు చేపట్టామని ఎంఈఓ కు వాళ్ల టీం కి ఆదేశించామన్నారు. 6,300 మంది విద్యార్థులకు మండల వ్యాప్తంగా కిట్టు అందిస్తామన్నారు. పదవ తరగతి పరీక్షా కేంద్రాలను పరిశీలించిన తర్వాత ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఎంఈఓ శేషాద్రి వాసు సిబ్బంది పాల్గొన్నారు.

బిజెపిని సాగనంపుదాం..దేశాన్ని కాపాడుకుందా..

సీపీఐ, సీపీఎం నాయకుల పిలుపు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంబి స్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని రాష్ట్ర వ్యాప్తంగా సీపీఐ, సీపీఎం నాయకులు పిలుపునిచ్చారు. బిజెపి విధానాలపై వ్యతిరేకిస్తూ వారు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను విస్తృతంగా ప్రజలలోకి ప్రచారం చేయాలనే లక్ష్యంతో ఏప్రిల్ 14 నుండి 30 వరకు సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో జరిగే ప్రచారభేరి చేపట్టనున్నారు. అందులో భాగంగా నేడు నెల్లూరులోని డాక్టర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఈ ప్రచార జాతను ప్రారంభించామని, దానికి సంబంధించిన వాల్ పోస్టర్లను గురువారం సంతపేట సీపీఐ కార్యాలయంలో ఉభయ కమ్యూనిస్టు పార్టీ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించి ఈ సమావేశంలో గోడపత్రికలను ఆవిష్క రించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య, సీపీఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ అన్నదమ్ముల్లా కలిసి మెలిసి ఉండాల్సిన ప్రజల మధ్య మోడీ -అమిత్ షాల నాయకత్వంలో బిజెపి- ఆర్ఎస్ఎస్ కూటమి మత విద్వేషపు చిచ్చు రాజేస్తుందన్నారు. మరోవైపు ఆదానీ -అంబానీ లాంటి కార్పొరేట్ శక్తులకు దేశ సంపదను దోచి పెడుతోందన్నారు. దీనిపై ఎవరైనా ప్రశ్నించే ప్రతి ఒక్కరినీ నిరం కుశంగా అణచి వేస్తోందన్నారు దేశంలోని అడవులను భూములను విద్యుత్తు ప్రాజెక్టులను గనులను కార్పొరేట్లకు అక్ర మంగా కట్టబెడు తోందన్నారు. అన్నిరకాల నిత్యావసర వస్తువుల ధరలు పెంచి, ప్రజలపై మోయలేని భారాలు మోపుతోందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇంత అన్యాయ ద్రోహం చేస్తున్న మోడీ ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీయలేని దౌర్భాగ్య స్థితిలోకి రాష్ట్రాన్ని పాలిస్తున్న వైసీపీ ప్రభుత్వం పోయిందన్నారు. ఇలాంటి పరిస్థితులో దేశంలో రాష్ట్రంలో అలుము కుంటున్న చీకట్ల నుండి బైటపడటానికి ప్రజలే ఉవ్వెత్తున కదిలి ఉద్యమించాలని అటువంటి మహోద్యమం నిర్మించడానికి వామపక్ష పార్టీలైన సీపిఐ సీపీఎం ముందుకొస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, సయ్యద్ సిరాజ్, శానవాజ్, నంది పోగు రమణయ్య, ఏఐవైఎఫ్ నాయకులు మున్నా, మధు సిపిఎం జిల్లా నాయకులు, మాజీ డిప్యూటీ మేయర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

'మా నమ్మకం నువ్వే జగన్..'

విశాలాంధ్ర -వలేటివారిపాలెం: మా నమ్మకం నువ్వే జగన్ -జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం ఆరవ రోజు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు కందుకూరు శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి ఆదేశాలతో ముఖ్యమంత్రి వైయస్. జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సరికొత్త కార్యక్రమం 'మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమాన్ని వలేటి వారిపాలెం మండలంలోని అంకభూపాలపురం గ్రామ సచివాలయం పరిధిలో సర్పంచ్ ప్రగడ ఆదిలక్ష్మి వైసీపీ నాయకులు ప్రగడ వెంకటేశ్వర్లు, బొమ్మిరెడ్డి తిరుపతి రెడ్డి, ప్రగడ వెంకటేశ్వర్లు తదితరులు మా నమ్మకం నువ్వే జగన్ -జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని విజయవంతం గా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లు, గ్రామస్తులు ఇంటింటికి వెళ్లి మా నమ్మకం నువ్వే జగన్ కిట్లను పంపిణీ చేసి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాల గురించి వివరించి ఇంటి యజమాని కోరిక మేరకు జగనన్న మొబైల్ స్టిక్కర్స్, డోర్ స్టిక్కర్స్‌ను అంటించి 8296082960 అనే నెంబర్‌కి మిస్డ్ కాల్ చేయించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర- కలువాయి : మన వెంకటగిరి సమన్వయకర్త, రాష్ట్ర కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డ్ చైర్మన్ అండ్ తిరుపతి జిల్లా వైసీపీ అధ్యక్షులు నేదురుమల్లి రాం కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కలువాయి మండలం తోపు గుంట గ్రామ పంచాయతీ తోపుగుంట గ్రామంలో జగనన్నే మా నమ్మకం కార్యక్రమంలో 7 వ రోజునిర్వహించారు. కలువాయి జడ్పీటిసి బులగాకుల అనిల్ రెడ్డి, ఎంపీపీ ఆర్ లక్ష్మీదేవి, సర్పంచ్ నాపా నిఖిల్, ఎంపీటీసీ ఎంపిఎన్ ప్రసాద్, వైసీపీ సీనియర్ నాయకులు చల్ల భక్తవత్సల్ రెడ్డి, నాపా రాఘవేంద్ర, ఎర్రంనేని వెంకటేశ్వర్ల, మాదాల రమేష్, మన్యం చంద్రబాబు , గోపి దేశి రమణయ్య, వడ్లపూడి శ్రీనివాసులు, వాలంటీర్లు, గృహ సారథులు, పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న చేస్తున్న అభివృద్ధి పనుల గురించి ఇస్తున్న పథకాల టోల్ ఫ్రీ నెంబర్ గురించి వివరించారు.

ఇఫ్తార్ యా విందులో వైసీపీ నాయకులు

విశాలాంధ్ర-రాపూరు: రంజాన్ పండుగ సందర్భంగా ఉపవాసాలుంటున్న ముస్లింలం దరికి తిరుపతి జిల్లా వైసిపి అధ్యక్షులు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురు మల్లి రాంకుమార్ రెడ్డి, రాపూరు స్థానికు లు ఉమ్మడి నెల్లూరు జిల్లా ఎంఎల్ సి మేరిగ మురళీధర్, ఎఎంసి మాజీ చైర్మన్ మండల వైసిపి ప్రముఖులు పాపకన్ను మధుసూదన్ రెడ్డి, దయాకర్ రెడ్డి రాష్ట్ర వైసిపి రైతు సంఘ కార్యదర్శి బత్తి నపట్టాభిరామిరెడ్డి, మండల వ్యవసాయ మండలి చైర్మన్ నెల్లూరు రవీంద్రారెడ్డి ఈద్ మూబారక్ తెలియజేసిన శుభాకాంక్షలు తెలిపారు. రాపూరు మండల స్థానికులు సుదీర్ఘ రాజకీయ కుటుంబ సభ్యులైన పాపకన్ను మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఇఫ్తార్ ముస్లిం సోదరులందరికీ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసి నేదురుమల్లి రాంకుమా ర్ రెడ్డి చేతుల మీదుగా నిష్టగా ఉప వాసం వున్న ముస్లింసోద రులకు విందును వడ్డించి ముస్లిం సోదరు లకు రంజాన్ మాసం శుభాకాం క్షలు తెలిపారు. ఎల్ల ప్పుడూ జగ నన్న తోడుగా ఉండి మీ ఆశీస్సులు వారికి చేరాలని కోరుతూ ముస్లిం సోద రులు సోదరీ మణులకు రంజాన్ మాస ఉపవాస దీక్షలు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలవై వైసీపీ నాయకులు, శ్రీకి రెడ్డి శశిధర్‌రెడ్డి నారాయణరెడ్డి, పిచ్చిరెడ్డి, మండల మైనారిటీ నాయకులు డాక్టర్ ఖాదర్ భాషా, షాదిమంజిల్ చైర్మన్ గౌస్ పీర్, ఈద్గా కమిటీ చైర్మన్ బాబు(కోకిల) షాది మంజిల్ వైస్ చైర్మన్ చిన్న మస్తాన్, అబ్దుల్ గని, లైటింగ్ ఖాదర్ బాషా, వస్త్రవ్యాపరస్తులు నజీర్, మండల వైసిపి నాయకులు, ముస్లీం మత పెద్దలు, యువకులు, పిల్లలు, ముస్లీం సోదరులు పాల్గొన్నారు.

ప్రతి రైతు మట్టి పరీక్షలు చేయించుకోవాలి

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: ప్రతి రైతువిధిగా మట్టి పరీక్షలు చేయించు కొని దానికి అనుకూలంగా పంట లు, ఎరువులు వేసుకో వడం సాగు పద్ధతులు వల్ల ఎంతో మేలు చేకూ రుతుందని మం డల వ్యవసా యశాఖ అధికా రి ఎం.హేమంత్ భరత్ కుమార్ ఒక ప్రకటనలో తెలి పారు. గురువారం మండలంలోని పోకూరు రైతు భరోసా కేంద్రం లో మట్టి పరీక్ష వారోత్సవాల సందర్భంగా మట్టి నమూనాలు సేకరించి పరీక్షించుకోవడం ద్వారా ప్రయో జనం కలుగుతాయని వ్యవసాయ, ఉద్యానవన సహాయకులకు భూసార పరీక్షలపై ఒకరోజు శిక్షణ నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి ఎం. హేమంత్ భరత్ కుమార్ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి ఎం. హేమంత భరత్ కుమార్ మాట్లాడుతూ ప్రతి రైతు విధిగా పరీక్షలు చేయించుకుని దానికి అనుకూలంగా పంటలు వేసు కోవడం, ఎరువులు వేసు కోవడం సాగు పద్ధతుల పాటించటం ఎంతో మేలని తెలిపారు. అనంతరం కందుకూరు వ్యవసాయ సబ్ డివిజన్ టెక్నికల్ వ్యవసాయ అధికారి సీహెచ్ వివిఎల్. దుర్గ మాట్లా డుతూ వ్యవసాయ, ఉద్యానవన సహాయకులు క్షేత్ర స్థాయిలో మట్టి నమూనాల సేకరణలో విధిగా పాల్గొని రైతులకు అవగాహన కల్పించి వారిని కూడా భాగస్వాములు చెయ్యాలి అని కోరారు. భూసార పరీక్ష ప్రాముఖ్యతను వారికి వివరించారు. అనంతరం అప్పన బోయిన మాల్యాద్రి పొలంలో సిబ్బందికి మట్టి నమూనా సేకరణ విధానాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని రైతు భరోసా కేంద్రంలోని వ్యవసాయ, ఉద్యానవన సహాయకులు పాల్గొన్నారు.

ఎస్ఐ ను సన్మానించిన మాల్యాద్రి గౌడ

విశాలాంధ్ర- నెల్లూరు: వింజమూరులో నూతన ఎస్ఐ గా బాధ్యత లు స్వీకరించిన రంగా నాథ్‌గౌడ్‌ను ఉద యగిరి నియోజక వర్గం జై గౌడా ఉద్యమం అధ్యక్షు లు పంది మాల్యాద్రి గౌడ్ ఆయనను మర్యాద పూర్వకం గా కలిసి శాలువాతోసన్మానించి పుష్ప గుచ్ఛం అంద జేశారు. ఈ కార్యక్రమంలో గౌడ్ మిత్రులు పొన్నం చిన్నా, జిలాని, మహేష్, మౌలాలీ, ఈశ్వర్, పలువురు పాల్గొన్నారు.

విజయవంతంగా గడపగడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర-లింగసముద్రం: మండల పరిధిలో సచివా లయం 2 లో గల వాక మల్ల వారిపాలెం జంపాల వారి పాలెం గ్రామాలలో గడపగడ పకు మన ప్రభుత్వ కార్యక్రమం కందుకూరు శాసన సభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి ఆధ్వర్యంలో రెండవ రోజు గురువారం విజయవంతంగా గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆ ప్రాంతంలోని ప్రతినివాసానికి స్వయంగా వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ద్వారా లబ్ది లెక్కలతో సహా వివరించారు.అదే సందర్భంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాల వలన మీ కుటుంబాలు సంతోషంగా ఉన్నాయా అని ప్రశ్నించారు.లబ్ది పొందిన ప్రజలు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల వల్ల తాము సంతోషంగా ఉన్నామని వివరించారు. ఇదే సందర్భంలో పలువురు ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు సమీపంలో ఉన్న అధికారులను ప్రజల సమస్యలు పరిష్కరించాలని అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేయాలని సూచించారు. ఇదే సందర్భంలో ప్రజలతో మాట్లాడు తూ అన్ని వర్గాల ప్రజలకు అండదండలు అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మరల ముఖ్యమంత్రి చేయటమే మన అందరి లక్ష్యం కావాలని ప్రజలకు పిలుపు ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెన్నా కృష్ణయ్య జడ్పీటిసి నళిని పద్మ, మండల వైసీపీ కన్వీనర్ పిచ్చపాటి తిరుపతిరెడ్డి, సర్పంచ్ పులి రాఘవులు , జెసిఎస్ కన్వీనర్ వరి కూటి కృష్ణారెడ్డి, వైసిపి నాయకులు ఉమ్మడిశెట్టి నాగేశ్వరరావు, పెన్న రమణయ్య రామారావు బ్రహ్మయ్య పాల్గొన్నారు.

జగనే మా నమ్మకం

విశాలాంధ్ర-ముత్తుకూరు: జగనే మా నమ్మకం కార్యక్రమం గురువారం మండలంలోని పలు పంచాయతీలలో జరిగింది. పంటపాలెం లో జరిగిన కార్యక్రమంలో వైసీపీ నాయకులు మారు సుధాకర్ రెడ్డి, చెంగారెడ్డి, సర్పంచ్ ఆలపాక సీనయ్య, ఎంపీటీసీ సభ్యులు విజయ కుమార్ రెడ్డి, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వాలంటీర్లు పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి జగన్మోహన్ రెడ్డి చేసిన సంక్షేమ పథకాలను వివరించి ప్రతి ఇంటికి మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లను అంటించారు. బ్రహ్మదేవునిలో జరిగిన కార్యక్రమంలో స్థానిక నాయ కులు జమీల్ భాష, మస్తాన్, సుబ్రహ్మణ్యం, బషీర్, ఎంపీటీసీ సభ్యులు హైమావతి, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను వారికి వచ్చాయా లేదా అని అడిగి తెలుసుకుని రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్ర మాలను వారికి తెలిపారు.

టిడిపి నాయకులను పరామర్శించిన మాజీ మంత్రి సోమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు సెంట్రల్ జైలులో రిమాండ్‌లో ఉన్న వెంకటాచలం టీడీపీ నాయకులు యనమల రాజేంద్ర తదితరులను టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మొదట జైలు ఆవరణలో వారి కుటుంబ సభ్యులను పలకరించి సోమిరెడ్డి ధైర్యం చెప్పారు. వైసీపీ ప్రభుత్వంలో ప్రజాపాలనను గాలి కొదిలి అక్రమ కేసులతో టీడీపీ నాయకులను జైళ్లకు పంపి కక్ష సాధించడమే పనిగా పెట్టుకున్నారు. యనమల రాజేంద్ర, తదితరు లపై వైసీపీ నేతలే దాడి చేసి తిరిగి బాధితులపైనే హత్యాయత్నం కేసులు బనా యించారు. మొన్న జంగాల పల్లిలోనూ గుమ్మడి రాజగోపాల్, రామయ్య ఇళ్లపైకి వచ్చి దాడి చేసి తిరిగి వారిపైనే అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపారు. బ్రిటీష్ పాలనలోనూ ఇంత దారుణమైన పరిస్థితులు లేవు. అరాచక పాలన సాగిస్తున్న వైసీపీ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయి. ప్రజలు త్వరలోనే జగన్మోహన్ రెడ్డి నీ ఇంటికి సాగనంపే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని సోమిరెడ్డి అన్నారు.

తహశీల్దారును కలిసిన కాగితాలపూరు ఎంపీటీసి

విశాలాంధ్ర- మనుబోలు: మనుబోలు మండలం కాగితాలపూరు గ్రామ ఎంపీటీసీ గుమ్మడి వెంకటసుబ్బయ్య యాదవ్ గోవిందరాజుపురం వైసీపీ నాయకులు, సర్వేపల్లి నియోజక వర్గం సోషల్ మీడియా కో కన్వీనర్ గుంజి రమేష్ తహశీల్దార్ లక్ష్మీ నారాయణ గురువారం కలిశారు. ఈ సందర్భంగా ఆయన తహశీల్దారుకు బోకే అందజేసి శాలువాతో సత్కరించారు. పిడూరు పాలెం, వెంకన్నపాలెం, నాయకులు రామిరెడ్డి ,గోపిరెడ్డి, పద్మనాభరెడ్డి ,మనోహర్ రెడ్డి, తదితరులు తహశీల్దారు లక్ష్మీ నారాయణ ను కలిసి బొకే అందజేసి శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా గ్రామాల పలు విషయాలపై చర్చించారు.

మేయర్ ను కలిసిన కమిషనర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు నగరపాలక సంస్థ నూతన కమిషనర్ గా వికాస్ మర్మత్, ఐఎయస్ గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. అనంత రం నగరపాలక సంస్థ మేయర్ స్రవంతి జయవర్ధన్‌ను మేయర్ ఛాంబర్‌లో కమిష నర్ మర్యాద పూర్వకంగా కలిశారు. నూతనంగా వచ్చిన కమిషనర్ వికాస్ మర్మత్ కు మేయర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మేయర్, కమిషనర్ తో పలు అంశాలపై చర్చించారు. పరస్పర సహకారంతో నగర అభివృద్ధికి కృషి చేయాలని మేయర్ సూచించారు.

జగన్ ప్రభుత్వంలో రైతులకు, మహిళాభివృద్ధికి పెద్దపీట

- రాష్ట్రంలో జనరంజక పాలన
- సచివాలయ కన్వీనర్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి

విశాలాంధ్ర-మర్రిపాడు: మర్రిపాడు మండలం బుధవాడ పంచాయతీ లోని గ్రామాల్లో సచివాలయ కన్వీనర్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో గృహసారధులు కలిసి ఇంటింటికి వెళ్లి వైసీపీ ప్రభుత్వం అధికారం లోకి వచ్చినప్పటి నుండి ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గురించి వివరించి వారి అభిప్రాయాన్ని తెలుసుకున్నారు. అనంతరం వారి అంగీకారం తో ఇంటింటికి స్టిక్కర్ అంటించారు. ఈ సందర్భంగా లబ్ధిదార మహిళలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిసంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి బటన్ నొక్కితే లంచాలకు తావులేకుండా నేరుగా మా అకౌంట్ లోకి డబ్బులు పడటం గొప్ప విషయమని, ఆ డబ్బులు మాకు ఎంతగానో ఉపయోగ పడ్డాయని సంతోషం వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో ఓటు వేసి మళ్ళీ రెండోసారి ముఖ్యమంత్రి గా జగన్ ను గెలిపించుకుంటామని తెలిపారు. సచివాలయ కన్వీనర్ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం అధికారం లోకి వచ్చినప్పటినుండి ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ద్వారా వారి ఆర్థిక ఎదుగుదలకు కృషి చేస్తున్నారని అన్నారు.సీఎం జగన్ రైతులకు, మహిళా అభివృద్ధి కి పెద్ద పీట వేసారన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికిరాజకీయ పార్టీలు,కులమతాల కు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తూ రాష్ట్రం లో జనరంజక పాలన కొనసాగుతుందని తెలిపారు.మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేషణ స్పందన వస్తుందని 2024లో జగనన్న ను ముఖ్యమంత్రి ని చేయడానికి ప్రజలు సిద్ధం గా ఉన్నారన్నారు.

పరీక్ష కేంద్రం తనిఖీచేసిన తహశీల్దార్

విశాలాంధ్ర- కలువాయి : కలువాయి లోని బివిఎస్ఆర్ జడ్పీ హైస్కూలో జరుగు తున్న పదో తరగతి ఏ, బి,పరీక్ష కేంద్రాలను కలువాయి తహశీల్దార్ పసుపులేటి సుబ్రహ్మణ్యం తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యా లు కలగకుండా చూడాలని ఆయన తెలిపారు.

గ్రామాల్లో చెట్లు నాటే కార్యక్రమం: దూడల

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలంలోని గ్రామాల్లో ని శక్తికేంద్రాలలో భారతీయ జనతా పార్టీ చెట్లునాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాపూరు మండలంలోని తేగచెర్ల గ్రామంలో బిజెపి మండల అధ్యక్షులు దూడల పెంచలయ్య శక్తి కేంద్ర ఇంచార్జీగా అగ్రామంలో చెట్లు నాటి వాటికి రక్షణగా వరలు ఏర్పాటు చేశారు. మండలం లోని పంగిలి గ్రామం లో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు సామ ర్ల జయసింహ అగ్రామ శక్తికేంద్రా ఇంచార్జీగా చెట్లు నాటారు. మండలం లోని పలు గ్రామాల్లో బిజెపి శక్తి కేంద్ర ఇంచార్జీ లు చెట్లునాటె కార్యక్రమం నిర్వహించారు.

110 జీఓ అమలుకు విశ్వవిద్యాలయాల ఉప కులపతులకు అదేశాలివ్వాలి

ఉన్నత విద్యా మండలి చైర్మన్‌ని కోరిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: విజయవాడలో ఉన్నత విద్యా మండలి చైర్మన్ హేమచంద్ర రెడ్డి, ఎగ్జామ్స్ సెట్స్ ప్రత్యేక అధికారి సుధీర్ రెడ్డి, లను ఎమ్మెల్సీ లు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, కల్పలత రెడ్డి, రామచంద్రారెడ్డి కలిశారు. యూనివర్సిటీ ల్లో పనిచేస్తున్న ఒప్పంద అధ్యాపకుల హోదా మార్పు విషయం, 110 జీ ఓ ను అమలు చేసేలా అన్ని విశ్వవిద్యాలయల ఉప కులపతులకు అదేశాలివ్వాలని వారు కోరారు. బి ఈడి కళాశాలల్లో స్పాట్ అడ్మిషన్ల షెడ్యూల్ గడువును పెంచాలని కోరారు. అన్ని విషయాలపై వారు సానుకూలంగా స్పందించి సమస్యలను త్వరలోనే పరిష్కారిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ టీచర్స్ ఫెడరేషన్ నాయకులు కేశవరపు జాలిరెడ్డి, పిఆర్‌టియూ రాష్ట్ర అధ్యక్షులు గిరిప్రసాద్ , ఎస్‌వియూ కాంట్రాక్టు అధ్యాపకుల అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ కల్లూరు కిషోర్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.